# మంత్రిని సన్మానించిన చైర్మన్ గిరిధర్‌రెడ్డి



**జహీరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖామాత్యులు కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఎంపిపి అధ్యక్షులు ఎన్ గిరిధర్‌రెడ్డి సన్మానించారు. ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించడం ఆనందంగా ఉందని ఆమర సంతోషం వ్యక్తం చేశారు. హైదకాబాద్‌లోని మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డి నివాసానికి చేరుకుని శాలువా, పూలబొకేను అందించి సత్కరించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



# కెసిఆర్ కాలనీలో ఘనంగా హోలీపండుగ

**రామాయంపేట, మార్చి 24, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సి పాలిటీ పరిధిలో ఉన్న కేసీఆర్ కాలనీలో (డబుల్‌బెడ్‌రూమ్) ఆదివారం హోలీ పండుగను కాలనీ వాసలు ఘనంగా జరుపుకున్నారు. పండుగ ముందు రోజు శనివారం రాత్రి కాలనీవాసులు అందరు కలిసి కామదహనం నిర్వహించారు. రాత్రి కమాన్ వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి కామున్ని కాల్చారు. ఆదివారం చిన్నపిల్లల నుంచి పెద్దలవరకు రంగుల పండు గను ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందం పంచుకున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నాడు హోలీ పండుగ సెలవుదినంగా ప్రకటించగా, రామాయంపేటలో మాత్రం ఒకరోజు ముందుగానే పండగ నిర్వహించారు.



కాముని దహనం చేసిన దృశ్యం




మాట్లాడుతున్న ఆర్డీవో రాంమూర్తి

## ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకే 5కె రన్

### ఆర్డీవో రాంమూర్తి

**హుస్నాబాద్, మార్చి 24, ప్రభాతవార్త :** ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 5కె రన్ నిర్వహించినట్లు ఆర్డీవో రాంమూర్తి అన్నారు. ఆదివారం ఎన్నికల స్విప్ కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఆర్డీవో రాంమూర్తి ఆధ్వర్యంలో 5కెరన్ నిర్వహించారు. రన్ అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఓటు హక్కు వినియోగంపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవగాహన పరుగులో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ పంట్లను పంపిణీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటర్లను చైతన్య పరచడంతో పాటు ఓటు హక్కు, విలువ, వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు హక్కు నమోదు చేయించుకోవడంతోపాటు ప్రతీ ఒక్కరు తమ హక్కును సేచ్ఛాయుతంగా ఎన్నికలలో పాల్గొని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ తహశీల్దార్ రవిందర్‌రెడ్డి, ఆర్డివో డిటి దేవేంద్ర, ఎలక్షన్ డిటి రుక్మిణి, ఎస్ఐ తోట మహేష్‌తో పాటు పాల్గొన్నారు.

## బహుజనుల ద్రోహి ఆర్ఎస్ ప్రవీణ్

### బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గొర్ల అయిలేష్‌యాదవ్

**హుస్నాబాద్, మార్చి 24, ప్రభాతవార్త :** దళిత బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా పనిచేస్తానంటూ ప్రగల్భాలు పలుకుతూ బిఎస్‌పిలో చేరి నాలుగు రోజులు గడవక ముందే తనేంటే ఏమిటతో తెలిపోయిన రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలంగాణలో అధికారం దక్కకుండా పోయిన బిర్ఎస్ పార్టీ పంచన చేరిన తాను తన నిజస్వరూమేంటో చూపించి దళిత బహుజునులకు ద్రోహం చేసాడని బిసి సంక్షేమసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గొర్ల అయిలేష్‌యాదవ్ మండిపడ్డారు. ఈ నేపథ్యంలో అయిలేష్‌యాదవ్ మాట్లాడుతూ దొరల గడీలను కూల్చి దళితులకు న్యాయం చేయాల్సిన ప్రవీణ్‌కుమార్ ఇలా దొకల పంచన చేరడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. దీంతో అసలు ప్రవీణ్‌కుమార్ నిజ్వరూపం ఏంటో ప్రజలకు తెలిసిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శివయ్య, కేడం లింగమూర్తి, మడప జైపాల్‌రెడ్డి, పెరుమాండ్ల నర్సాగౌడ్, అశోక్‌ఆదవ్, పచ్చిమట్ల శ్రీకాంత్‌గౌడ్, అక్కు శ్రీనివాస్, సముద్రాల పద్మ, దొంతరవేఏని శ్రీనివాస్, బంక చందుయాదవ్, కొలిపాక అశోక్, గుగులోతు రాంబాబునాయక్, లింగసల్లి సారయ్య, లావుడ్యఖైలూనాయక్, పాల్గొన్నారు.

## సాధారణ రంగులతోనే హోలీ పండుగను నిర్వహించుకోవాలి

### మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి సిద్దిపేట**

ఎలాంటి రసాయానిక రంగులు పులముకోకుండా సాధారణ రంగులు నోటితోనే ప్రజలు హోళీ వేడుకలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని సిద్దిపేట శాసనసభ్యులు, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రలజకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పండుగలకు అత్యంత ప్రాధాన్యం ఉండేదని ప్రస్తుతం అలా లేదని అంటూ అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో పండుగను చేసుకోవాలని ముఖ్యంగా చిన్నారుల పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. హానికరమైన రంగులను వినియోగించకుండా చూసుకోవాలన్నారు.

## కరాటే ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు

**ప్రభాతవార్త ప్రతినిధి సిద్దిపేట**




మాట్లాడుతున్న విద్యాధికారి శ్రీనివాసరెడ్డి

జిల్లాస్థాయి కరాటే పోటీల్లో అత్యతం ప్రతిభకనబర్చిన విద్యార్థులకు సిద్దిపేట జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 150 మంది విద్యార్థులు సిద్ధిపేట, రాఘవాపూర్, కొండపాకలోనా కెజిబివి నుండి పాల్గొని కరాటే బెల్ట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచారని అన్నారు. ఇందుకు కరాటే మాస్టర్ భాగ్యరాజ్ ప్రోత్సహకమే ప్రధాన కారకమని చెబుతూ విద్యార్థులు ప్రశంసాపత్రాలు సాధించాడం పట్ల వారిని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా చీఫ్ అంజనేయులు, పాగరాజు. సాయిక్రిష్ణ. సాయిప్రణతి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన నెమలి.. పోలీసులకు అప్పగింత

**హుస్నాబాద్, మార్చి 24, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో ఒక పొలంలో గాయపడిన జాతీయపక్షి నెమలిని తోటపల్లికి చెందిన రైతు వివేక్ హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. దీంతో స్పందించిన ఎస్ఐ తోట మహేష్ తక్షణమే అటవీశాకు సమాచారమందించి అప్పగించారు. ఈ సందర్గంగా రైతును మహేష్ అభినందించారు.



గాయపడిన నెమలిని పోలీసులకు అప్పగిస్తున్న రైతు వివేక్

# నర్సారెడ్డి, ప్రతాప్‌రెడ్డి మధ్య చీకటి ఒప్పందం

### -ఎన్నికల వేళ డ్రామాలు ఆడుతున్న నేతలు.. బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్

**గజ్వేల్ టౌన్, మార్చి 24 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిల మధ్య చీకటి ఒప్పందం ఉందని, వారిద్దరు విమర్శలు చేసుకుంటూ పత్రికల్లోకి ఎక్కుతూ వారి చుట్టూ గజ్వేల్ రాజకీయాలు ఉన్నాయన్నట్లు ఎన్నికల వేళ డ్రామాలు ఆడుతున్నారని బిజెపి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్ ఆరోపించారు. ఆదివారం గజ్వేల్‌లో బిజెపి పట్టణ పదాధికారుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మనోహర్‌యాదవ్ మాట్లాడుతూ గజ్వేల్ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే 2014 ముందు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఏం చేశారో, బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళిన ప్రతాప్‌రెడ్డి ఏం చేశారో ప్రజలకు తెలుపాలని డిమాండ్ చేశారు. పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో గజ్వేల్ పూర్తిస్థాయి అభివృద్ధి పనులను పూర్తి చేయించడంలో బిఆర్ఎస్ గజ్వేల్ నాయకులు విఫలమయ్యారన్నారు. రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రెండు వరుసల రోడ్లు ఇలా ఎన్నో పనులను పూర్తి చేయలేదన్నారు. గజ్వేల్ బస్టాండ్‌ను నిరుపయోగంగా నిర్మించారని అన్నారు. నరేంద్రమోడి ప్రభుత్వం గజ్వేల్ ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వేలైన్‌ను పూర్తి చేయించారని, ములుగు కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని మోడీ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి 400లకు పైగా సీట్లతో ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని అన్నారు. మెదక్ పార్లమెంట్ నుండి మాధవనేని రఘునందన్‌రావు భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఈ దేశ చరిత్రలో నరేంద్రమోడి ప్రభుత్వం ద్వారానే అంత్యోదయ సిద్ధాంతంతో దేశంలో చిట్టచివర ఉన్న పేదలకు ఉచిత రేషన్, కరోనా కష్టకాలంలో ఉచిత టీకాలు, చిన్నకారు రైతులకు కిసాన్ సమాన్ నిధి, చిరు వ్యాపారులకు సెక్యూరిటీ లేని ఆర్థిక రుణాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు కొలుపుల నరేందర్, ఐల మహేందర్, మంద వెంకటేష్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు మైస విజయ్, నాయిని సందీప్, వడ్డేపల్లి ప్రసాద్, నరసింహా, పట్టణ కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, నవీన్, కోశాధికారి లింగంపల్లి హరికుమార్, అధికార ప్రతినిధులు ఎల్ల బాబు, ఎర్రగొల్ల రాజు, వివిధ మోర్చాల అధ్యక్షులు మెతుకు కరుణాకర్, కుంకుమ రాణి, సంగం కరుణాకర్, గడ్డమీద ప్రశాంత్, దువ్వల రాజు, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ సాయితేజ, పోలింగ్‌బూత్ అధ్యక్షులు పవన్‌కుమార్, కూరాకుల శ్రీకాంత్, కుమారస్వామి, శివ, స్వామి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మనోహర్‌యాదవ్



నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు

## వడగండ్ల వానకు నష్టపోయిన పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి

**నిజాంపేట, మార్చి 24, ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా గతవారం కురిసినటువంటి వడగండ్ల ప్రభావం వల్ల నష్టపోయిన వరి మరియు మొక్కజొన్న క్షేత్రాలను ఆదివారం రోజున జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ పరిశీలించారు. మండల వ్యాప్తంగా అన్నీ గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు పంట నష్ట వివరాలను సేకరిస్తున్నటువంటి విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతువారిగా పంటనష్ట వివరాల సేకరణ కోసం 15 మంది వ్యవసాయ విస్తరణాధికారులు సర్వేచేసి పంట నష్ట వివరాలను సేకరిస్తున్నారు. వీటి వివరాలను ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో సతీష్‌తో పాటుగా వ్యవసాయ విస్తీర్ణాధికారులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా బండ్ల ఊరేగింపు

**పాపన్నపేట, మార్చి 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని యూసుఫ్ పేట, కొత్తపల్లి గ్రామల్లో కాముని పౌర్ణమిని పురస్కరించుకుని అనంత పద్మ నాభ స్వామికి బండ్లు తిరిగే కార్యక్రమం నిర్వహించారు. పౌర్ణమి రోజుల బండ్లను ఊరేగించడం ఆనవాయితీగా వస్తోంది. ఆనవాయితీ ప్రకారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి బండి ముందు తిరుగగా దాన్ని ఇతర బండ్లు అనుసరించాయి. బండ్లు తిరిగే కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అనంత పద్మనాభ స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.



చిన్నశంకరంపేటలో హోలీ పండుగను జరుపుకుంటున్న యువకులు

## పట్టణంలో ఘనంగా హోలీ

**చిన్నశంకరంపేట, మార్చి 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చిన్న శంకరంపేటలో ఆదివారం నాడు హోలీ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగ కేరింతలు, ఆందోత్సవాల మధ్య ఆదివారం హోలీ పండుగను జరుపుకున్నారు. పట్టణంలో ఏ వీధిలో చూసిన హోలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు, యువతీ యువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తెలారు. పలు చోట్ల హోలీ సందర్భంగా కామదహనం నిర్వహించారు. చిన్నా పెద్దా కలిసి ఆడుతూ పాడుతూ రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ, పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

### వెల్దుర్తి మండలంలో...

**వెల్దుర్తి, మార్చి 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఆదివారం నాడు హోలీ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నా పెద్దా అందరూ కలిసి హోళి పండుగను సంతోషంగా ఆనందంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, కేరింతలు కోడుతూ ఆటా, పాటలతో పండగను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక గంగపుత్రులు కాలనీతో పాటు ప్రధాన వీదుల గుండా తిరుగుతూ రంగులు చల్లుకున్నారు. అనంతరం స్థానిక హనుమాన్ గుడి చౌరస్తా వద్ద తాడు ఆటను రోడ్డు ఇరువైపులా తాడును బిగించి యువకులు అటు ఇటు ఐదు సార్లు లాగారు. అలాగే కోలాటాలు ఆటలు ఆడి, అనంతరం తాడును యువకులు బుజాన వేడుసుకొని గ్రామ శివారులో గల గుడి చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ, హోళి పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.



వెల్దుర్తిలో హోలీ పండుగను జరుపుకుంటున్న దృశ్యం



ఫిర్యాదు ప్రతులను చూపిస్తున్న నాయకులు

### పదేళ్లలో ఎకరాలకు ఎకరాలు కబ్జాచేసిన బిఆర్ఎస్ నేతలు

## కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం.. కాంగ్రెస్ నాయకులు

**ప్రభాతవార్త ప్రతినిధి సిద్దిపేట**

మాజీమంత్రి శాసనసభ్యులు తన్నీరు హరీష్‌రావు అండతో ఇక్కడి బిఆర్ఎస్ నాయకులు ఆలకుంట మహేందర్ ఈ పదేళ్ళలో ఎకరాలకు ఎకరాలు కబ్జా చేసి దోచుకున్నారని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ మనుచౌదరి దృష్టికి తీసుకెళ్ళి ఈ రైతులకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ నాయకులు పూజల హరిక్రిష్ణ వారికి అభయమిచ్చారు. ఈ సందర్భంగా నష్టపోయిన రైతాంగం ఈ రోజు కాంగ్రెస్ నాయకులను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ కబ్జా తతంగమంతా ప్రభుత్వంలోని ఓ అధికారి అండదండలతోనే జరిగిందని చెప్పారు. ఈ దందాకు పాల్పడిన అధికారి సస్పెన్షన్‌కు డిమాండ్ చేస్తూ రైతులకు న్యాం చేసేలా చేస్తామని హరిక్రిష్ణ వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అత్తుఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ ఫ్లెక్సీని తొలగించు....

### -టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం

**ప్రభాతవార్త ప్రతినిధి సిద్దిపేట**

శాసనాసభ క్యాంపు కార్యాలయంలో నెలకొల్పిన ఫ్లెక్సీని తక్షణమే తొలగించుకోవాలని టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్‌రావుకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఎన్నికల సమయని కోడ్ కూసిందని గుర్తుంచుకుని గమనించి ఫ్లెక్సీని తొలగించానలి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ కొంకలవాడి సతీష్, నియోజకవర్గఅధ్యక్షులు బడుకోల్ రాకేష్‌యాదవ్, నాయకులు మొగిలి రాకేష్ పాల్గొన్నారు,



మాట్లాడుతున్న నాయకులు దరివల్లి చంద్రం

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్ట్

### -925 గ్రాముల గంజాయి స్వాధీనం

**జగదేవ్‌పూర్, మార్చి 24 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఏఎంఆర్ కాల్వ వద్ద గంజాయి అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్రమోహన్ తన సిబ్బందితో కలిసి కాల్వ వద్దకు వెళ్లి అనుమానాస్పదంగా బైక్‌పై అటూ ఇటూ తిరుగుతున్న ధర్మారంకు చెందిన జురు ఆకాష్(19), పీర్లపల్లికి చెందిన బర్రెంకల శశిధర్(23) జగదేవ్‌పూర్‌కు చెందిన దోమ మహిపాల్(23), నవీన్(24) లను ఎస్ఐ ప్రశ్నించగా వారి మాటల్లో తడబాటుతనాన్ని గమనించారు. దీంతో ఎస్ఐ చంద్రమోహన్ గట్టిగా ప్రశ్నించడంతో వారి వద్ద ఉన్న గంజాయి ప్యాకెట్లను చూపించడంతో వారిని విచారించగా మునిగడప గ్రామంలోని దేవుని నవీన్‌కుమార్ నుండి గంజాయి కొనుగోలు చేసినట్లు వారు తెలిపినట్లు ఎస్ఐ తెలిపారు. మునిగడప గ్రామానికి చెందిన నవీన్ కుమార్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా అతని వద్ద 325 గ్రాముల గంజాయితోపాటు రూ.2వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వారిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు.

**త్వరలో మిగతా వారిని పట్టుకుంటాం**

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గంజాయికి బానిసలైన యువకులు, వ్యక్తులు ఉన్నారని వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని, గంజాయి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా అమ్మినా, కొనుగోలు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ చంద్రమోహన్ అన్నారు.

## మధు ఫ్యామిలీ దాబాపై టాస్క్‌ఫోర్స్ దాడులు

### మద్యం బాటిళ్లు స్వాధీనం

**సిర్గాపూర్, మార్చి 24, ప్రభాతవార్త:** మండలంలోని పోచాపూర్ గ్రామ శివారులో కొనసాగుతున్న మధు ఫ్యామిలీ దాబాలో ఆదివారం టాస్క్‌ఫోర్స్, సిసిఎస్ పోలీసులు, అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా నిర్వహించిన మందు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దాబాలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యంను సిర్గాపూర్ గ్రామంలోని గణేశ్ వైన్స్ నుంచి ఎమ్మార్పీ ధరలకు కొని దాబాలో అధిక ధరలకు మద్యం ప్రియులకు అమ్మేందుకు సిద్దంగా ఉంచినట్లు దాబా యజమాని బిచ్కుంద రాములు తెలిపారన్నారు. దాబాలో నిల్వ ఉంచిన 54 బాటిళ్లు ఉన్నట్లు గుర్తించామని వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ట్రావెల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**రామచంద్రాపురం, మార్చి 24, ప్రభాతవార్త:** ఆగి ఉన్న వ్యక్తిని ట్రావెల్స్ బస్సు ఢీకొన్న సంఘటనలో వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన రామచంద్రాపురం మండలం రైల్వే ట్రాక్ వద్ద రాజదాని హోటల్ వద్ద శనివారం రాత్రికి చోటు చేసుకుంది. రామచంద్రాపురం పోలీసుల కథనం ప్రకారం... ఎస్ఎన్ కాలనీకి చెందిన జి యాదయ్య (58) వాకింగ్ చేసేందుకు రైల్వే ట్రాక్ పక్కన రాజదాని హోటల్ వద్ద నిలబడి ఉండగా అటుగా అతివేగంగా వచ్చిన ఎస్‌టిఎస్ ట్రావెల్స్ బస్సు (టిఎస్ 08యుజె 9595) ఢీకొనడంతో యాదయ్య అక్కడికి అక్కడే మృతి చెందాడన్నారు. ప్రమాదాన్ని గుర్తించిన బేగరి యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ఏటిఎం చోరీకి యత్నం

**చిన్నశంకరంపేట, మార్చి 24, ప్రభాతవార్త:** ఏటీఎం చోరీకి గుర్తుతెలియని దుండగులు యత్నం చేసిన ఘటన మండల పరిధి గవ్వలపల్లి చౌరస్తాలో శనివారం అర్థరాత్రి చోటు చేసుకుంది. చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.... గవ్వలపల్లి చౌరస్తాలో మెదక్-చేగుంట రహదారిని ఆనుకొని ఉన్న ఎస్‌బీఐ ఏటిఎంను గుర్తుతెలియని దుండగులు పగుటకొట్టి డబ్బులు తీయడానికి ప్రయత్నం చేశారు. మిషన్ తెరచుకోకపోవడంతో వారు అక్కడి నుండి వెళ్లిపోయారు. ఏటిఎం సూపర్‌వైజర్ సాయన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. సీసీ కెమెరాలో నిందితులను గుర్తించామని ఎస్ఐ వివరించారు.



ఏటిఎం చోరీకి పాల్పడుతున్న నిందితుడు

# ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న బిజెపి ప్రభుత్వం

### కార్పొరేట్ శక్తులకనుకూలంగా వ్యవహరిస్తూ ఎలక్టోరల్ బాండ్స్‌తో బిజెపి లబ్ధి... రాజకీయ పార్టీ ఇచ్చిన ఎలక్షన్ బాండ్లను తోసిపుచ్చిన సీపీఎం పార్టీ రాబోయే లోక్ సభ ఎన్నికల్లో భువనగిరి బరిలో సిపిఎం.. సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

**పటాన్‌చెరు, మార్చి 24, ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు ఆరోపించారు. ఆదివారం పటాన్‌ఛెరు పట్టణంలోని శ్రామిక భవన్‌లో జరిగిన పార్టీ సభ్యుల సమావేశంలో చుక్కా రాములు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజా స్వామ్యాన్ని ఖూని చేస్తుందని, అందులో భాగమే ఢీల్లీ ముఖ్య మంత్రి క్రేజీవాల్‌ను అరెస్టు చేశారన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు అరవింద్ కేజ్రీవాల్‌ను ఏ రకంగా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. కార్పొరెట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ఎలక్టోరల్ బాండ్స్‌తో లబ్ధి పొందుతుందన్నారు. మెజారిటి ఎస్‌బిఐ బాండ్స్ బిజెపికే ఉన్నాయని, ఎలక్షన్ కమిషన్ బహిర్గతం చేసిందని గుర్తు చేశారు. రాజకీయ పార్టీలు ఇచ్చిన ఎలక్షన్ బాండ్స్‌ను సిపిఎం పార్టీ తోసి పుచ్చిందన్నారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అహంకారపూరితంగా వ్యవహరించడం వల్లే అధికారం కోల్పోయిందన్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో సిపిఎం పార్టీ తరుపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి నుంచి సిపిఎం పార్టీ బరిలో ఉంటుందని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం అనేక కార్యక్రమాలు చేస్తుందని పెర్కొన్నారు. అనంతరం పటాన్‌చెరు ఏరియా కమిటి కార్యదర్శిగా ఎండి వాజీద్ అలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య, ఏ మాణిక్యం, సిపిఎం ఏరియా కమిటి సభ్యులు పాండురంగా రెడ్డి, బి నాగేశ్వరరావు, ఎన్ శ్రీనివాసరావు, అర్జున్, ఎంజివి ఎస్ ప్రసాద్, మూర్తి, బివిఆర్‌కే ప్రసాద్, విష్ణు, నర్సింహారెడ్డి, జార్జ్, శ్రీనివాసరెడ్డి, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చుక్క రాములు



7వ వార్డు న్యూ గాంధీ నగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కాంగ్రెస్ నేత శ్రీగణేష్

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : శ్రీగణేష్

కంటోన్మెంట్, మార్చి 24 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని సీనియర్ కాంగ్రెస్ నేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు. ఆదివారం 7వ వార్డు న్యూ గాంధీ నగర్‌లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో 3 నెలల్లో 6 గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను బారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## కంటోన్మెంట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మారుతీ గౌడ్

కంటోన్మెంట్, మార్చి 24 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోయిన్‌పల్లి ప్రాంతానికి చెందిన కె. మారుతీ గౌడ్‌ను నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమించినట్లు యూత్ కాంగ్రెస్ గ్రేటర్ అధ్యక్షుడు మోత రోహిత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎన్.ఎస్.యు.ఐ.లో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీని, యూత్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశామన్నారు. తమ సేవలను గుర్తించి గ్రేటర్ అధ్యక్షుడు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

### బిఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు అభినందనల వెల్లువ

చిక్కడపల్లి, మార్చి 24 ప్రభాతవార్త: బిఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను ముషీరాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహ్ నేతృత్వంలో ఆదివారం కలిసి ఘనంగా సత్కరించారు. నియోజకవర్గం నుంచి ఎక్కువ మెజారిటీ తీసుకువచ్చే విధంగా తామంతా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ హోంమంత్రి మహమూద్ ఆలీ, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, మాగంటి గోపినాథ్, ముషీరాబాద్ బిఆర్ఎస్ మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులున్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం పండుగ



బోరబండలో సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ చర్చిలో మట్టల ఆదివారం పండుగలో ర్యాలీలో పాల్గొన్న భక్తులు

యూసుఫ్‌గూడ, మార్చి 24, ప్రభాతవార్త : బోరబండ డివిజన్ పరిధిలోని సెయింట్ ప్రాన్సిస్ జేవియర్ చర్చిలో మట్టల ఆదివారం పండుగను ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ సోదరులు చర్చి వద్ద నుంచి ఎన్ఆర్ఆర్‌పురం సైట్ 2 స్వరాజ్‌నగర్ వీధుల వెంట ప్రార్థనలు చేస్తూ యేసయ్య నామాన్ని ఘనపరుస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో విచారణ గురువు రెవరెండ్ ఫాధర్ శాంతమూర్తి, విక్టర్, రాబిన్, జెకబ్, యూజిన్, క్లైమెంట్, ఎడ్వర్డ్, లారెన్స్, విజయ్, అలెక్స్, జాన్, జాన్ అల్ఫోన్స్, యన్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

### బిజెపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన బండి సంజయ్, వడ్డేపల్లి రాజేశ్వరరావు



కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 24, ప్రభాతవార్త: కరీంనగర్ టౌన్ బిజెపి కార్యకర్త తణుకు సాయి తల్లి అనారోగ్యంతో కూకట్‌పల్లిలోని ఓమిని ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కరీంనగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు పేషెంట్‌కు అందుతున్న చికిత్స గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందజేయాలని వైద్యులకు సూచించారు. కుటుంబ సభ్యులను అధైర్యపడొద్దని, బిజెపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.



వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన ఆంజనేయులుకు శుభాకాంక్షలు తెలుపుతున్న వేముల నర్సింగ్‌రావ్, నల్ల శ్రీనివాస్‌రెడ్డి, కూన సుమన్‌గౌడ్, సంతోష్

## లోక్‌సభ ఎన్నికల్లో దళిత బహుజన పార్టీకి మాల మహానాడు మద్దతు




వడ్లమూరిని కలిసి మద్దతు ప్రకటించిన నాయకులు

సైఫాబాద్, మార్చి 24 ప్రభాతవార్త: రాష్ట్రంలోని లోక్‌సభ ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ తరపున పోటి చేస్తున్న అభ్యర్థులకు మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటి సంపూర్ణంగా మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం పార్టీ జాతీయ కార్యాలయంలో మాల మహానాడు కార్యనిర్వాహక అధ్యక్షుడు నక్కా దేవేందర్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్‌ను కలిసి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవందర్ మాట్లాడుతూ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు వి.ఎల్.రాజు ఆదేశాల ప్రకారం దళిత బహుజన పార్టీకి ఈ లోక్‌సభ ఎన్నికల్లో మద్దతు ఇస్తున్నామని, పార్టీ అభ్యర్థుల విజయం కోసం తీవ్రంగా కృషి చేస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, దళితుల ఐక్యత కోసం, రాజ్యాంగ రక్షణ అమలు కోసం, మనువాద దోపిడీ మాఫియా పాలకులపైన పోరాటం చేస్తూ దళితులకు రాజ్యాధికార సాధన కోసం ఏనలేని కృషి చేస్తూ అంబేద్కర్ పొలిటికల్ పవర్ సాధన కోసం రాజకీయ పోరాటం చేస్తున్న దళిత బహుజన పార్టీ అభ్యర్థులకు మాల మహానాడు మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఎల్.రాజు, వడ్లమూరి కృష్ణస్వరూప్, జె.ఎన్.రావు, దేవేందర్ పాల్గొన్నారు.

## తెలంగాణ చరిత్రకు చేర్పు తెలంగాణ దార్శనికుల పుస్తకం

రవీంద్రభారతి, మార్చి 24 ప్రభాతవార్త : హైదరాబాద్ సంస్థానం, విమోచనం చెందిన చరిత్రకు చేర్పుగా హైదరాబాద్ సంస్థానం విమోచనానికి, ప్రాంతీయ బోధనకు పునాదులు వేసిన తెలంగాణ దార్శనికులు పుస్తకం నిలుస్తుందని, ఇది తెలంగాణ చరిత్ర చేర్పు అని ప్రముఖ సాహితీవేత్త డా. ఏనుగు నరసింహారావు అన్నారు. తెలుగుభాషా చైతన్య సమితి, గోల్కొండ సాహితీ కళాసమితి, తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలుగుభాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో డా. హారతి ద్వారకానాథ్ రచించిన తెలంగాణ దార్శనికులు పుస్తక పరిచయం, రచయిత సన్మాన సభ ఘనంగా జరిగింది. గోల్కొండ సాహితీ కళాసమితి డా. అర్థ చంద్రప్రకాష్‌రెడ్డి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త డా. ఏనుగు నరసింహారెడ్డి విశిష్ట అతిథులు గంటా మనోహర్‌రెడ్డి, వేమూరి అనంత రామకృష్ణశర్మ, పి.బడేసాబ్, రామకృష్ణ చంద్రమౌళి, డా. చింది బద్రీనాథ్, నక్క శ్రీనివాస్‌యాదవ్ తదితరులతో కలిసి ముందుగా తెలంగాణ దార్శనికులు పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## కార్వాన్‌లో హోలీ వేడుకలు



హోలీ వేడుకల్లో పాల్గొన్న దేవర వంశీ

మెహిదీపట్నం, మార్చి 24, ప్రభాతవార్త : హిందూ జన జాగరణ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం కార్వాన్, న్యూ సత్యనారాయణ నగర్, జాఫర్‌గూడ ప్రాంతాలలోని స్థానికులు హోలీ వేడుకలను నిర్విహించారు. ఈ సందర్భంగా చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు పాల్గొని రంగులు చల్లుకొని సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో గుడిమల్కాపూర్ డివిజన్ బిజెపి యువ నాయకులు దేవర వంశీ పాల్గొని రంగులు చల్లారు. సంస్కృతి సాంప్రదానికి ప్రతీకైన ఈ హోలీ పండుగ చెడుపై విజయం సాధించిన సందర్భంగా సుఖం, దుఖం, సంతోషం, విచారం అన్ని కలసిన రంగులే ఈ హోలీ వేడుక అన్నారు. రాగద్వేషాలకు అతీతంగా అందరిని ఒక్క చోటుకు చేర్చి మన అందరి జీవితాలను రంగులమయం చేయాలని హిందూ జన జాగరణ వేదిక ఆకాంక్షిస్తుందని తెలిపారు. వేడుకల్లో స్వామి, కరుణాకర్, రామ్ స్థానిక బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు భాషోద్ధారకుడు సీపీ బ్రౌన్

**సంస్మరణసభలో పాల్గొన్న రాష్ట్ర పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త**



ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర పోలిసుహౌజింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త

చిక్కడపల్లి, మార్చి 24 ప్రభాతవార్త: తెలుగు భాష వ్యాకరణానికి మార్గం చూపి సీపీ.బ్రౌన్ తెలుగు భాషోద్ధారకుడు అని తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త అన్నారు. శతాబ్దిపూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమం ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో సీపీ.బ్రౌన్ సంస్మరణ సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కొల్లేటి దామోదర్‌గుప్త మాట్లాడుతూ ఆంగ్ల జాతీయుడు అయిన సీపీ.బ్రౌన్ తెలుగు భాషా పండితులను తెలుగు నిఘంటువు రూపకల్పన సమైక్యపరిచి బ్రౌన్ నిఘంటువును వెలుగులోకి తెచ్చారన్నారు. వేమన పద్యాలు ఆర్ధరహిత తాత్పర్యంతో తెలుగుజాతికి అందించిన మహనీయుడు బ్రౌన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాహితికిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, కళాభిమాని గుదిబండి వెంకటరెడ్డి, గాయకుడు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



నగరంలో జరిగిన ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న సినీనటి స్పందన పల్లి, డిజైనర్ గాయత్రి రెడ్డి మోడల్స్

## ద్విచక్ర వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



పేట్ బషీరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త: గుర్తు తెలియని వ్యక్తి కొంపల్లి బ్రిడ్జీ దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 65 సంవత్సరాలు ఉన్న ఒక గుర్తు తెలియని వ్యక్తి కొంపల్లి బ్రిడ్జీ దాటుతుండగా మేడ్చల్ నుండి సుచిత్ర వైపు వస్తున్న ద్విచక్ర వాహనం ఢీ కొనగా ఆ వ్యక్తికి తీవ్ర గాయలు కావడంతో 108 అంబులెన్స్ ద్వారా గాంధీ హాస్పిటల్‌కు తరలిచండం జరిగింది. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు డాక్టర్ తెలియజేశారని తెలిపారు. ఆ వ్యక్తి చామన ఛాయ కలిగి, నీలిరంగు చొక్కా, లైట్ బ్లూ కలర్ లుంగి ధరించినట్లు తెలిపారు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అప్పుల బాధతో డ్రైవర్ ఆత్మహత్య



మృతి చెందిన రవి కుమార్

పేట్ బషీరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త: అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాఘవేంద్ర కాలనీలో మంజల నాగ రవికుమార్ తన భార్యతో కలిసి నివాసం ఉంటున్నాడు. జీవనోపాధి కోసం కారు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. కొద్దిరోజులుగా డ్రైవర్ జాబ్ మానేసి ఇంట్లోనే ఖాళీగా ఉంటున్నాడు. శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మరణించాడు. అతను కొంతకాలంగా అప్పుల బాధలతో తన కుటుంబ సభ్యుల వరుస మరణాలతో మనస్థాపం చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

చిక్కడపల్లి, మార్చి 24 ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. ఆదివారం స్థానిక ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో పోలీసులతో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. సెంట్రల్ జోన్ డీసీపీ ఆదేశాల మేరకు ఈ వాహనాల తనిఖీ చేపట్టారు. బాగ్‌లింగంపల్లి, సుందరయ్య పార్కు తదితర ప్రాంతాలలో తనిఖీలు చేపట్టారు. ద్విచక్రవాహనాలు, కార్లను ఆపి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే వాహనాలను అనుమతించారు. కాగా పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యేవరకు తాము చేపట్టే వాహనాల తనిఖీలకు వాహనదారులు ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా తమకు సంపూర్ణ సహకారాన్ని అందించాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళా మృతి



తార్నాక, మార్చి 24 ప్రభాతవార్త : రోడ్డు దాటుతుండగా ప్రమాద వశాత్తు కింద పడిన ఓ గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్ పెక్టర్ పల్లె పద్మ కథనం ప్రకారం. తార్నాక చౌరస్తాలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద ఓ గుర్తు తెలియని మహిళ (50) కింద పడివుందని గమనించిన పెట్రోలింగ్ పోలీ సులు వెంటనే ఆమెను గాంధీకి తరలించారు. ఇదిలా ఉండగా ఆమె అంతకు ముందు పెట్రోల్ బంక్ సమీపం లో రోడ్డు తాటుతున్న క్రమంలో ఆర్టీసీ బస్సువేగంగా వస్తున్నది చూసి వెనక్కి తగ్గింది. దీంతో ఆమె అదుపు తప్పి కిందపడి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. దీంతో పోలీ సులు ఆమెను హుటా హుటిన గాంధీకి తరలించారు. ఆమె చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు వెల్లడించారు.

## కనిపిస్తే కరుస్తున్నాయి

మొదటి పేజీ తరువాయి..

ఎస్ఎంఎస్ పంపుతున్నారు. వాస్తవంగా మాత్రం ఒక్క కుక్కను పట్టుకున్న సంఘటన గానీ, నియంత్రణ చేసిన సంఘటనలు గానీ కనిపిం చడం లేదు. అయితే ఈ వీధి కుక్కల ను పట్టుకోవడం, వారికి ఆపరేషన్లు, మందులు, వారం రోజుల పాటు ఆహారం, ఇలా అన్నింటికి కలిపి భారీగానే నిధులను జిహెచ్ఎంసి వెచ్చిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో కలిపి 75వేలకు పైగా కుక్కకాట్లు నమోదు అవుతున్నాయి.

## లోక్‌సభ ఎన్నికల్లో ఏకం సనాతన్ భారత్ దళ్ పోటీ



ఎన్నికల మ్యానిఫెస్టోను ఆవిష్కరిస్తున్న రాజీవ్ షా, ఎన్.కే.చతుర్వేది

సైఫాబాద్, మార్చి 24 ప్రభాతవార్త: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఏకం సనాతన్ భారత్ దళ్ తెలంగాణలోని 17 స్థానాల్లో పోటి చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజీవ షా, ఎన్.కే.చతుర్వేది తెలిపారు. ఈ మేరకు ఆది వారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు దళ్ రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టోను ఆవిష్కరించి, మాట్లాడారు. తమ పార్టీ సనాతన హిందూ స్నేహపూర్వక అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్రంలో స్వాగతం పలుకుతుందన్నారు. రాష్ట్రంలో సనాతన స్నేహపూర్వక అభ్యర్థులు రాకతో తమ పార్టీ మరింతగా బలప డిందన్నారు. తమ పార్టీకి ఎన్నికల కమిషన్ పిల్లని గ్రోవి గుర్తును కేటాయించిందని, తమ పార్టీ అభ్యర్థులకే ఓట్లు వేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వినయ్‌శర్మ, భగత్‌సింగ్, బాలకృష్ణభట్, శాంతకుమారి పాల్గొన్నారు.

### అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : చొల్లేటి రమేశ్



5 వార్డు వాసవి కాలనీలో అన్నదానం చేస్తున్న చొల్లేటి రమేశ్

కంటోన్మెంట్, మార్చి 24 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు మెంబర్ చొల్లేటి రమేశ్ తెలిపారు. గురు పౌర్ణమిని పురస్కరించుకొని ఆదివారం ఓల్డ్ వాసవి నగర్ కమ్యూనిటీ హాల్‌లో చొల్లేటి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసవి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కొడితాల లక్ష్మణ్‌రావ్, డాక్టర్ ఉప్పల వేణుగోపాల్, వర్సపల్లి శ్రీనివాస్ మాజీ రంజీ క్రికెట్ ప్లేయర్ స్వరూప్ సతీమణి ఆశా గుప్తలకు శాలువకప్పి ఘనంగా సత్కరించారు.

## శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులుగా నల్ల సంజీవరెడ్డి నియామకం



శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులుగా నియామకపత్రాన్ని అందుకుంటున్న నల్ల సంజీవరెడ్డి

సైబరాబాద్ ప్రతినిధి, మార్చి 24 ప్రభావతార్త: శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులుగా నల్ల సంజీవరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రంగారెడ్డిజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుచల్లా నర్సింహారెడ్డి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియమాకపు ఉత్తర్వులను చేవెళ్ల ఎంపి అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి సమక్షంలో శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా నల్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తనపైనమ్మక ముంచి కాంగ్రెస్ పార్టీ కమిటీ గౌరవ అధ్యక్షులుగా నియమించిన పీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, డీసీసీ నర్సింహారెడ్డికి, శేరిలింగంపల్లి ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ గౌరవ అధ్యక్షులుగా టి. కృష్ణ నియామకం



శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ గౌరవ అధ్యక్షులుగా నియామకపత్రాన్ని అందుకుంటున్న టి.కృష్ణ

సైబరాబాద్ ప్రతినిధి, మార్చి 24 ప్రభావతార్త: శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ గౌరవ అధ్యక్షులుగా టి. కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు రంగారెడ్డిజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియమాకపు ఉత్తర్వులను చేవెళ్ల ఎంపి అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి సమక్షంలో శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా అందిం చారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. తనపైనమ్మక ముంచి కాంగ్రెస్ పార్టీ కమిటీ గౌరవ అధ్యక్షులుగా నియమించిన పీసీసీ అధ్యక్షులు, సిఎం రేవంత్ రెడ్డికి, డీసీసీ నర్సింహారెడ్డికి, శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### హోలీ పండుగ తెలుగు రాష్ట్రాల ప్రజల్లో కొత్త వెలుగులు తేవాలి

చిక్కడపల్లి, మార్చి 24 ప్రభాతవార్త: హోలీ పండుగ దేశ ప్రజలకు, ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని తెలంగాణ యూత్ జర్నలిస్ట్‌ఫెడరేషన్ అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయులు తనుగుల జితేందర్ రావు అన్నారు. హోలీ పండుగ సందర్భంగా ఆది వారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నో రకాల రంగులతో చిన్నా, పెద్దా ఆడా, మగ తేడా లేకుండా ప్రజలు ఎంతో ఆనందంగా జరుపుకునే హోలీ పండుగ వారి జీవితాల్లో ఆనందాన్ని ఇవ్వాలన్నారు.

## పాతబస్తీలో కాముని దహనం



హోలీ కామదహనం కార్యక్రమంలో పాల్గొన్న ఛత్రినాక మిత్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతికుమార్,ప్రతినిధులు

చార్మినార్,మార్చి 24 ప్రభాతవార్త : పాతబస్తీలోని ఛత్రినాక, లాల్‌దర్వాజ, గౌలిపుర, ఘాన్సీ బజార్, పుంనాపూల్, దూద్‌బౌలి, కోకరివాడి, షక్కర్‌కోటతో పాటు పలు ప్రాంతాలలో ఆదివారం హోలీ సందర్భంగా కామదహన కార్యక్రమాలను నిర్వహించారు. హోలీ పండుగ సందర్భంగా ఛత్రినాక మిత్ర యువ జన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కామద హనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఛత్రినాక మిత్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్, ప్రతినిధులు బి.కోటేష్, ఎస్.వేణు గోపాల్, బి.నితిన్ చారి, బి. వెంకటేష్, సుందర్ అయ్యంగర్, కె.అనిరుధ్, సుషిరిత్ పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నుంచే చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్‌జెండా ఎగరేస్తాం

**యంపి అభ్యర్థి రంజిత్‌రెడ్డి**




నల్లగండ్లలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్.రంజిత్‌రెడ్డి, కార్పొరేటర్లు జగదీశ్వర్‌గౌడ్, పూజితా జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లి, మార్చి 24ప్రభాతవార్త: చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ జెండాను శేరిలింగంపల్లి నియోజక వర్గం నుంచే ఎగరేస్తామని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్‌రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని నల్లగండ్లలో నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్, కార్పొరేటర్ పూజితగౌడ్ ఆధ్వర్యంలో నల్లగండ్లలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి, రంగారెడ్డిజిల్లా డీసీసీ అధ్యక్షులు,అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్షర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డిలు హజరయ్యారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలో ఆయా పార్టీలకు చెందిన బీఆర్ఎస్,బీజేపి నాయకులు, కార్యకర్తలు దాదాపు ఐదువందల మందికి పైగా కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీ నియోజక వర్గం ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు హనీఫ్,హమీద్,కూకట్‌పల్లి డివిజన్, పాపిరెడ్డికాలనీకి చెందిన నేత గుజ్జుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హరీశ్,ఎండి యాకూబ్,నాగేశ్, యం.శ్రీనివాస్,కే.ప్రశాంత్,సిహెచ్ రణదీర్, గౌతమ్, అరుణకుమార్, వంశీదర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి,మహిళా నేతలు శ్రావణి,పార్వతి,కవితలు కాంగ్రెస్‌పార్టీలో చేశారు.వీరికి యంపి అభ్యర్థి రంజిత్‌రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్‌లు కాంగ్రెస్‌పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యంపి అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలన చేస్తుందని, తమకు అవకాశం ఇస్తే పార్లమెంట్‌లో ప్రజాగొంతుకై పనిచేస్తామన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ. ప్రజాశీస్సులతో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి తిరుగులేని మెజార్టీతో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేవారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించిన శేరిలింగంపల్లి నియోజక వర్గంలో అధిక మెజార్టీని అందించి ఎంపి సీటును కానుకగా అందిస్తామన్నారు.

## సహజమైన రంగులనే వాడాలి

**ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్**

అఫ్జల్‌గంజ్, మార్చి 24 ప్రభాతవార్త: హోలీ పండుగ సందర్భంగా ప్రజలు సహజ రంగులను మాత్రమే చల్లు కోవడంతో ద్వారా ఎలాంటి ఇబ్బందులకు గురికారని ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ సూచించారు. హోళిపండుగ ను పురస్క రించుకుని ప్రజలు సంతోషం కోసం చల్లుకునే రంగుల మూలంగా ఆరోగ్యానికి ఇబ్బంది ఏర్పడే అవకాశాలు ఉంటాయన్నారు.ప్రజలుతమ అరోగ్యానికి హాని కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రంగులు చల్లుకునే సమయంలో తలకు కొబ్బరినూనె పూసుకోవాలని,కంటికి తగలకుండా రంగులు పూసుకోకవాలన్నారు. లేని పక్షంలో కొద్ది సేపు సంతోషంతో జీవితాం పాశ్చాతాపం పడవలసి వస్తుందన్నారు.హోళి పండుగ సందర్భంగా ప్రజలు అధిక రసాయనాలు ఉన్న రంగులను వాడుటం తగ్గించాలన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లలో లభించే రంగులలో అధిక శాతం రసాయనాలు కలిసి ఉంటాయన్నారు. రంగులు చల్లుకోవడం ద్వారా అంధత్వం, చర్మవ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రకృతి సిద్దంగా దొరికే రంగులను వాడుకుని పండుగను ఆనందోత్స వాల మధ్య జరుపుకోవాలన్నారు

**హోలీ పండుగ సందర్భంగా తీసుకునే జాగ్రత్తలు**

- చర్మానికిహాని కలిగించే రంగులు తలపై పడకుండా టోపి లేదా ఇతర ఎలాంటి రక్షణ సాధ్యమైన వస్తువును ధరించాలి
- రోడ్డుపై వెళ్లేటప్పుడు ఒక్కసారిగా అక్కడున్న గుంపు మీదకు పరిగెత్తకండి, వెంట క్లాత్‌ను ఉంచుకోవాలి
- రంగును అప్పటికప్పుడు తుడిపెయ్యడం వలన చివరకు క్లీన్ చేసుకునేటప్పుడు పెద్దగా శ్రమ ఉండదు
- మత్తుపదార్ధాలు సేవించకుండా హోళి ఆడితే బాగా ఎంజాయ్ చేయవచ్చును
- రసాయనాలు కలిసిన రంగులు వాడ కుండా సహజ సిద్ధమయిన రంగులు వాడండి
- చర్మంపై రంగుల్లో ఉండే రసాయనాలు ప్రభావం చూపకుండా అలివ్ అయిల్ లేదా కొబ్బరినూనె రాసుకుంటే మంచిది
- రంగులు పోవడానికి చర్మాన్ని గట్టిగా రుద్దకండి.అయిల్‌ను రాసాక పాలతో నెమ్మదిగా రంగును తుడిపే ప్రయత్నం చేయండి
- రహదారులపై వెళ్లే వాహనాదారులపై రంగులు చల్లకండి.

